ప్రైమ్‌టైమ్

# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 18 అక్టోబర్ 2025



## ఈశాన్య ఋతుపవనాల ప్రభావంతో 29 మండలాల్లో వర్షం

### నందలూరులో అత్యధికంగా 66 మిల్లీ మీటర్లు

రాజంపేట,అక్టోబర్17 ప్రభాతవార్త

నైరుతి రుతుపవనాలు నిష్క్రమించి ఈశాన్య ఋతుపవనాలు రావడంతో ఆ ప్రభావంతో అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా వర్షాలు పలకరించాయి. నందలూరు మండలంలో అత్యధికంగా 66 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లాలో మొలకలచెరువు మినహా అన్ని మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం నమోదయింది. చిట్వేలి 39.6, పెనగలూరు 52.4, చిన్నమండెం 18.4 ,సంబేపల్లి 18.2, టి సుండుపల్లె 28.2 ,లక్కిరెడ్డిపల్లె 8 ,రామాపురం 10, రాజంపేట 14.8, పుల్లంపేట 30.4, ఓబులవారిపల్లె 55, రైల్వే కోడూరు 19.4 ,పెద్దమండెం 16.4, కలకడ 32, పెద్దతిప్ప సముద్రం 8.6 ,రామసముద్రంలో 16.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.



## శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మరింత ప్రాచుర్యం

రాజంపేట,అక్టోబర్17 ప్రభాతవార్త



దేశ ప్రధానమంత్రి మొట్టమొదటి సారిగా జ్యోతిర్లింగము, శక్తిపీఠము ఒకే చోట ఉన్న క్షేత్రము , నిత్యము చండీ హోమం జరిగే క్షేత్రము భూ మండలానికి నాభి స్థానంలో ఉన్నటు వంటి క్షేత్రము ఈ క్షేత్రాన్ని నరేంద్ర మోదీ దర్శించుకున్నారని శ్రీశైలం ఆలయ చైర్మ న్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఈ ప్రాంతం అభివృద్ధి చెంది భక్తులకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. శ్రీశైల క్షేత్రానికి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం శ్రీశైల క్షేత్రానికి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచ్చేసిన సందర్భంగా ఆలయ చైర్మన్‌గా పోతు గుంట రమేష్ నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి వారికి స్వాగతం పలికినట్టు తెలిపారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్







రాయచోటి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్‌ను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు శుక్రవారం సాయంత్రం రాయచోటి లోని జూనియర్ కళాశాల గ్రౌండ్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మరియు టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన షాపింగ్ స్టాళ్లు ఫుడ్ కోర్టులను సందర్శించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం 8,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అంగీకరించిందన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో వాణిజ్య పన్నుల శాఖ డిఆర్డిఏ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ ను ప్రజలందరూ సందర్శించి జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరుతున్న లబ్ధిపై అవగాహన పెంచుకొని వస్తువుల మరియు సేవల వినియోగాన్ని పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ప్రజలందరూ అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ కు విచ్చేసి జిఎస్టి తగ్గింపు పై అవగాహన పెంచుకొని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించే లబ్ధిని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నాలుగు వారాలపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నేటి నుండి మూడు రోజులపాటు అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ కు జిల్లా ప్రజలందరూ విచ్చేసి అన్ని కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా కోరారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు షాపింగ్ ఫెస్టివల్ కు వచ్చిన ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీవో శ్రీనివాస్, పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, టూరిజం శాఖ అధికారి నాగభూషణం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి .

రాయచోటి, అక్టోబర్ 17: ప్రభాతవార్త



రాబోయే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకు నేందుకు వీలుగా, అన్నమయ్య జిల్లాలో బాణసంచా దుకాణదారులకు విక్రయాలు, నిల్వలపై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ శుక్రవారం కఠిన నిబంధనలను విధించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పక పాటించాలని, ఉల్లంఘిస్తే పేలుడు పదార్థాల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అవాంఛనీయ ఘటనలను నివారించేందుకు తక్షణమే ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజలకు ఇబ్బందిగా మారిన మురికి కాలువ

:దుర్వాసన వెదజల్లుతున్న దుస్థితి

:వర్షం వచ్చిందంటే మోకాళ్లపైకి మురికినీరు

: ట్రాఫిక్‌కు అడ్డంగా మారిన పరిస్థితి

: కాలువ నిర్మాణంపై అధికారులు పునరాలోచించాలి

బద్వేలు , అక్టోబర్ 17, ప్రభాతవార్త:



ప్రజాప్రతినిధులు, అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలోని సిద్దవటం రోడ్డు చికెన్ అంగళ్ల వద్ద తీసిన మురికి కాలువ వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాంట్రాక్టర్ల లబ్దికోసం దూరం ఆలోచించకుండా తాత్కాలిక నిర్ణయాలతో పనులు చేసి వెళ్లిపోతే పరిస్థితి యదాతథంగా వస్తున్న పరిస్థితులు పట్టణంలో అనేకం ఉన్నాయి. వాటిలో సిద్దవటం రోడ్డు చికెన్ అంగళ్లు, ఈ మధ్య కాలంలోని పట్టణంలోని డ్రైనేజీలన్ని శుభ్రపరిచేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి రూ.50 లక్షలకు పైగా టెండర్లు వేసి కాలువలు శుభ్రపరిచారు. కానీ వాటి వలన ఎలాంటి ప్రయోజనం లేదు. అన్ని డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసినా మళ్లీ పూడికలు ఏర్పడడంతో మురికి నీరంతా రోడ్లపైకి రావడం జరుగుతుంది. సిద్దవటం రోడ్డు చికెన్ అంగళ్లు, మైదుకూరు రోడ్డులోని స్టేట్ బ్యాంక్‌తో పాటు పోరుమామిళ్ల రోడ్డులోని దర్గా వద్ద చిన్నపాటి వర్షానికే రోడ్లపైకి మురికినీరు చేరుతున్నాయి. ఇలాంటి సమయంలో ఆలోచించకుండా కాలువ తీసి రూ.30లక్షలతో పనిచేసేందుకు ప్రారంభించారు. గతంలో ఇదే ప్రాంతంలో ఉన్న రూములు తొలగించి ఆర్టీసీ కాంపౌండ్ పరిధి దగ్గరికి కట్టేవిధంగా నిర్ణయం తీసుకుని ఒక్కొక్కరి వద్ద లక్షా 50వేలు వసూలు చేశారు . తర్వాత ప్రభుత్వాలు మారడంతో వాటి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. కట్టిన డబ్బులు రాలేదు, కొత్త నిర్మాణాలు చేపట్టలేదు.ఇప్పుడు అదే స్థానంలో కాలువలు తీస్తే ఇక అనుమతులు పూర్తిస్థాయిలో ఇచ్చినట్లు మారితే భవిష్యత్తులో ట్రాఫిక్‌కు పూర్తిగా అడ్డంగా మారే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే ఇప్పుడున్న దుకాణాలు రోడ్డుకు దగ్గరగా ఉండడం, కాలువ రోడ్డుపైకి రావడం వాటిపైన దుకాణాలు పెట్టుకోవడం జరుగుతుండడంతో వాహనాలు రోడ్లపైకి వస్తూ సిద్దవటం రోడ్డులో ట్రాఫిక్ పూర్తిగా ఇబ్బందికరంగా మారింది. ఇలాంటి పరిస్థితులలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించి కాలువ కట్టకుండా ఉన్న దుకాణాలు తొలగించి వెనుక కట్టుకునేందుకు మార్గం ఆలోచించి అపుడు డ్రైనేజీని నిర్మిస్తే కొన్నేళ్లపాటు ఇబ్బంది లేకుండాఉంటుంది. అలాకాకుండా ఉన్నదాంట్లోనే పూడికలు తీసి వాటిలోనే నిర్మాణం చేపడితే కాంట్రాక్టర్లు లబ్ది పొంది ప్రజాధనం వృదా అవుతుంది తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని ప్రజలు, ప్రజాసంఘాలు అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా ఆలోచించి సిద్దవటం రోడ్డులోని చికెన్ అంగళ్లు తొలగించి దుర్వాసన రాకుండా దుకాణాలు వెనకకు పంపి నూతన కాలువను నిర్మించడం వలన డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరవని ప్రజలు అంటున్నారు.

### వర్షం వచ్చిందంటే రోడ్లపైకి మురికి నీరు:





వర్షం వచ్చిందంటే సిద్దవటం రోడ్డులోని మురికి నీరంతా రోడ్లపైకి చేరుతోందని, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, చికెన్ అంగళ్లు తొలగించి దుకాణాలు వెనకకు నిర్మించేలా చూడాలి. అంతేకాకుండా ఇక్కడ నూతన నిర్మాణాలు చేపట్టేందుకు ఒక్కో దుకాణం నుంచి లక్షా 50 వేలు వసూలు చేశారని, డబ్బులు ఇవ్వలేదు, రూములు నిర్మించలేదని, ఇప్పుడు కూడా అధికారులు పూర్తిస్థాయిలో ఆలోచించకుండా కాలువ నిర్మాణాలు చేపడుతున్నారని ట్రాఫిక్‌కు పూర్తిగా అంతరాయంగా మారుతుంది.

- చంద్రశేఖర్, సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్

## నకిలీ మద్యం కేసులో పోలీస్ కస్టడీకి నిందితులు

ఉదయం నుంచి సాయంత్ర వరకు పోలీస్ విచారణ

సబ్ జైలు వద్ద నెలకొన్న హడావుడి



సబ్ జైల్ నుంచి తీసుకెళుతున్న దృశ్యం

మదనపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

నకిలీ మద్యం తయారు కేసుకు సంబంధించి శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు పదిమంది నిందితులను పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. ములకలచెరువు నకిలీ మద్యం తయారు కేసులో ప్రధాన నిందితుడైన కట్టా సురేంద్ర నాయుడుతో పాటు మిగిలిన నిందితులను పోలీస్ కస్టడీ తీసుకొని క్షుణ్ణంగా విచారణ చేపడుతున్నారు. తొలిత నిందితులను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అనంతరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సిట్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిందితులను విచారిస్తున్నారు. విచారణలో నిందితులకు సంబంధించి ఎలాంటి సమాచారం పత్రికా విలేకరులకు ఎక్సైజ్ పోలీసులు వెల్లడించలేదు. నిందితులను సబ్ జైల్ నుంచి తీసుకెళ్లేటప్పుడు జైల్ లు వద్ద పెద్ద ఎత్తున హడావుడి నెలకొంది. నిందితులను చూసేందుకు పలువురు ఎగబడ్డారు. నిందితులు సయ్యద్ హాజీ, కుక్కల బాలరాజు, గణేషన్ మని మారన్, అనంతన్ శ్రీనివాసన్, సూరియా వెంగదేశన్, వెంకటేశన్ సురేష్, మిథున్ దాస్, అంతా దాస్, కట్టా సురేంద్ర నాయుడు, కె. నాగరాజు లను కస్టడీకి తీసుకున్నారు. ములకలచెరువు నకిలీ మద్యం తయారు కేసు రాష్ట్రంలో సంచలనం లేపిన విషయం తెలిసిందే. పోలీసుల విచారణలో మద్యం తయారీ కేంద్రంలో పోలీసులు కు లభించిన డైరీ, సెల్ఫోన్ కాల్ డేటా, నకిలీ మద్యం క్రయవిక్రయదారుల సంబంధించి వివరాల మేరకు 22 మంది నిందితులు ఉన్నట్టు గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు. వారిలో ఇప్పటికే 13 మందిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు, మిగిలిన వారి కోసం గాలింపులు చేస్తున్నారు. ఈ కేసును సిట్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు. బెల్టు షాప్‌లకు సరఫరా చేసిన వివరాలు, ప్రధాన నిందితుడు జనార్దన్ రావు, తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్రారెడ్డితో ఉన్న ఆర్థిక లావాదేవీలు పలు కీలక విషయాలపై పోలీసులు నిందితులను విచారించినట్లు తెలిసింది. కట్టా సురేందర్ నాయుడు ను మూడు రోజులపాటు విచారించనున్నారు. మిగిలిన 9 మందిని రెండు రోజులపాటు విచారించి సబ్ జైలుకు పంపన్నారు. పోలీస్ విచారణలో ఎక్సైజ్ ఈఎస్ మధుసూదన్ అసిస్టెంట్ ఈఎస్ జోగేంద్రలు పాల్గొన్నారు.

## నిబంధనల అతిక్రమించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

మైదుకూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



పట్టణంలోని ఓ ప్రైవేట్ మెడికల్ స్టోర్లో ఆర్ఎంపి ఓ ప్రైవేట్ క్లినికల్ లో వైద్యం చేయడంతో మరణించినట్లు సమాచారం తెలుసుకున్న అధికారులు డిప్యూటీ డి.యం.హెచ్.ఓ డా.వి.మల్లేష్,డెమో డా. భారతి, మెడికల్ ఆఫీసర్ ఎస్. అయేషా, డిస్ట్రిక్ట్ లీగల్ కాన్సలైటెంట్ ఎం.పాలేశ్వర్ తదితరులు పట్టణంలోని కడప రోడ్డు ప్రైవేట్ క్లినిక్ ను సందర్శించి సీజ్ చేయడం జరిగింది. అనంతరం డెమో డాక్టర్ భారతి మాట్లాడుతూ పట్టణంలో పర్మిషన్ లేకుండా నడుపుతున్నటువంటి ఏదైనా మెడికల్ స్టోర్ ఆర్ఎంపి వారు ఎవరైనా రిజిస్టర్ యాజ్ ఫర్ యాక్ట్ ప్రకారం జిల్లా వైద్య శాఖ అధికారులు ఖచ్చితంగా వాటిపై చర్యలు తీసుకొని సీజ్ చేయడం జరుగుతుంది. అంతేకాక చాలామంది మైదుకూరు పట్టణంలో నాలుగు రోడ్ల యందు మెడికల్ షాపుల వెనుక ఆర్ఎంపీలు ప్రజలకు వైద్యం చేస్తున్నారు. అనారోగ్యంతో మెడికల్ స్టోర్‌కు వెళితే అక్కడే ఆర్ఎంపీలు ఉన్నారని చెప్పి వైద్యం చేయడం జరుగుతుంది. దీనిపై డ్రగ్స్ జిల్లా అధికారులకు తెలియజేయడం జరిగింది. మైదుకూరు పట్టణంలో నాలుగు రోడ్ల యందు చాలామంది ఇలానే వైద్యం చేస్తున్నారు. మెడికల్ స్టోర్ ద్వారా ఆర్ఎంపీలు నడుపుతున్నారని కాబట్టి ఫస్ట్ డ్రగ్స్ కంట్రోల్ తర్వాత మెడికల్ వెనుక యాక్షన్ తీసుకుంటే ఆర్ఎంపీలు కూడా ట్రీట్మెంట్ ఇవ్వడానికి భయపడతారని కాబట్టి తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కడప రోడ్డు ఓ ప్రైవేట్ మెడికల్ షాప్ యందు ట్రీట్మెంట్ చేయడంతో చనిపోయారని మా దృష్టికి రావడంతో జిల్లా నుండి వచ్చి సీజ్ చేయడం జరిగింది.

## అనుమతులు లేకుండా అక్రమంగా టపాసులు విక్రయిస్తే చర్యలు

కడప, అక్టోబరు 17, ప్రభాతవార్త:



జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారిపై పేలుడు పదార్థాల చట్టం, ఐపీసీ సెక్షన్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్‌లు కలిగిన దుకాణాదారులు మాత్రమే బాణాసంచా విక్రయాలు చేయాలన్నారు. సూచించిన బహిరంగ ప్రదేశాలలో వారికి కేటాయించిన ప్రాంతంలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకొని నిబంధనలు ఎక్కాగా పాటించాలన్నారు. షాపులకు, షాపులకు మధ్య నిర్దేశించిన దూరం తప్పనిసరన్నారు. పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణాసంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా, తయారు చేసినా వాటిని వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటువంటి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. పండగను సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. ఎక్కడైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా డయల్ 112, లేదా సంబంధిత పీఎస్‌కు సమాచారం అందించాలని వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

## ఎర్రచందనం స్మగ్లర్లకు శిక్ష

రాయచోటి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి పర్యవేక్షణలో చేపట్టిన గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ విజయవంతమైంది. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తిరుపతి జిల్లా ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు కీలక తీర్పును వెలువరించింది. నిందితులు 1నారాయణప్ప శివ కుమార్ (27), 2సుబ్రహ్మణ్యం మంజునాథ్ (27) (కోలార్ జిల్లా, కర్ణాటక)న్యాయమూర్తి ఏ.నరసింహమూర్తి ఐదు (5) సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. ఒక్కొక్కరికి రూ. 3,00,000/ (మూడు లక్షల రూపాయలు) జరిమానా. జరిమానా చెల్లించకపోతే అదనంగా 6 నెలల జైలు శిక్ష విధించారు. మొలకలచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో 2019 లో నమోదైన కేసు (నెం. 71/2019). ఈ కీలక కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో అద్భుతమైన కృషి చేసిన, యస్ మహేంద్ర, డీఎస్పీ, మదనపల్లి (పర్యవేక్షణ) ఏ.అమరనారాయణ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, పి. రామకృష్ణ, అప్పటి ఎస్ఐ, మొలకలచెరువు (దర్యాప్తు అధికారి) సీ. వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్, మొలకలచెరువు, ఎం.కే. నరసింహుడు, ప్రస్తుత ఎస్ఐ, మొలకలచెరువు కె. శ్రీనివాసులు (1382), కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్, ఆర్. గణేష్, కోర్టు కానిస్టేబుల్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## లింగ నిర్ధారణ నివారణ చట్టంపై అవగాహన..

వేంపల్లె :అక్టోబర్ 17:(ప్రభాత వార్త)



గర్భస్థ పిండి పరిక్ష, లింగ నిర్ధారణ నివారణ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి డిప్యూటీ హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా అన్నారు. శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మగ పిల్లలపై మక్కువతో ఆడ పిల్లలను పెంచలేక పోవడం అజ్ఞానమన్నారు. మూఢ నమ్మకాల వల్ల ఆడ పిల్లలను గర్భస్థ పిండ దశలోనే అంతమొందిస్తున్నారని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. వీటి నివారణకు పిసిపిఎన్డీటీ చట్టం 1994 అమల్లోకి వచ్చిందనారు. గర్భస్థ పిండ పరిక్ష నిర్వహిస్తే భారీ జరిమానాతో పాటు 3 ఏళ్ల జైలుశిక్ష విధిస్తారన్నారు. అలాగే ఆడ శిశువును కాపాడి, సృష్టిని రక్షిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాణి, ఏఎన్ఎం లక్ష్మిదేవి, సుజాత, అంగన్వాడీ సిబ్బంది జీవకళ, మహిళలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు వేంపల్లి రోడ్డుకు మోక్షం కలగడం హర్షనీయం

వేంపల్లె: అక్టోబర్ 17 (ప్రభాత వార్త):

ఎట్టకేలకు వేంపల్లి రోడ్డుకు మోక్షం కలగడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లి లో రోడ్డు విస్తరణ పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి తులసిరెడ్డి పరిశీలించారు .ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పులివెందుల వేంపల్లి కడప రోడ్డులో వేంపల్లి పట్టణ పరిధిలో 3. 8 కిలోమీటర్ల పొడువుతో నాలుగు లైన్ల సిసి రోడ్డు 2023 జూన్ 28న మంజూరయిందని ,2025 మార్చి 15 నాటికి పనులు పూర్తి కావాల్సి ఉందని అన్నారు .కానీ దురదృష్టవశాత్తు 27 శాతం పనులు పూర్తయ్యాక మిగిలిన పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. మొత్తం విలువ 47 కోట్ల ఎనిమిది లక్షల రూపాయలు కాగా అందులో 8 కోట్ల 17 లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయలు ఇప్పటికే కాంట్రాక్టర్ కు చెల్లించడం జరిగింది. తర్వాత నిధుల కొరత కారణంగా పనులు నిలుపుదల చేయడం జరిగింది. విస్తరణ పనులు అర్థాంతరంగా నిలిచిపోయిన కారణంగా అప్పటికే ఉన్న రోడ్డును త్రవ్వడం జరిగింది. కొత్త రోడ్డు వేయలేదు. దీనివలన అటు వాహనదారులు, బాటసారులు, ప్రజలు గత రెండున్నర సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భూలోకంలో యమలోకం చూస్తున్నారని తులసి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున అనేకసార్లు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. మిగతా పార్టీలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. పర్యవసానంగా గత రెండు రోజులుగా పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులతో కలిసి తులసి రెడ్డి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడారు. పునఃప్రారంభం పట్ల హర్షం వెలిబుచ్చుతూ ఈ పనులను శీఘ్రగతిన పూర్తి చేయాలని, నాణ్యత పాటించాలని తులసి రెడ్డి వారికి విజ్ఞప్తి చేశారు.



## ఉత్తమ ప్రసూతి వైద్య నిపుణురాలుగా వైద్యురాలు శ్రీలత

పీలేరు అక్టోబర్ 17 ప్రభాతవార్త:

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రసూతి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రముఖ స్త్రీల వైద్యనిపుణురాలు డా.శ్రీలత ఉత్తమ ప్రసూతి వైద్యురాలిని ప్రభుత్వం గుర్తించింది. శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్. శ్రీలత కు ఉత్తమ ప్రసూతి వైద్య నిపుణురాలుగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ న్యాయమైన ఆశాజనకమైన ప్రపంచంలో యువతకు కావలసిన కుటుంబాలను సృష్టించడానికి, కుటుంబ సభ్యులను బలోపేతం చేయడానికి మీరు చేసిన కృషి అభినందనీయమని అన్నారు. దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని డాక్టర్ శ్రీలత తెలిపారు. పీలేరు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి విభాగంలో కాన్పునకు వచ్చే గర్భవతులకు తనదైన శైలిలో ఉత్తమ వైద్యాన్ని అందించి తల్లి బిడ్డను సంరక్షించడంలో డాక్టర్. శ్రీలతకు ప్రత్యేక ప్రజాధరణ ఉంది. ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న గర్భవతులనైనా వీలైనంతవరకు సాధారణ కాన్పులు అయ్యే విధంగా డాక్టర్ శ్రీలత వైద్యం ఉంటుందని పలువురు మహిళలు ప్రశంసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న డాక్టర్.శ్రీలత ను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్. చంద్రశేఖర్, తన తోటి డాక్టర్స్ బృందం, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఐఒ డా.ఉషశ్రీ, డిఎం అండ్ హెచ్ఓ లక్ష్మీనరసయ్య, డెమో దేవశిరోమణి సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్తమ ప్రసూతి వైద్యురాలిగా ప్రశంసా పత్రం అందుకుంటున్న దృశ్యం

## సీజే గవాయ్ పై దాడి అనాకరిత చర్య

చిట్వేలి,అక్టోబర్ 17, ప్రభాతవార్త:



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ బూట్ విసురుతూ దాడి చేయడం అనాగరిత చర్య అని మండల ఎంఆర్పిఎస్ బాధ్యుడు మంద నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఈ దాడిని ఖండిస్తూ ఎమ్మార్వో కార్యాలయం ముంగిట నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో స్పందనకు వినతి పత్రం అందించారు. తదుపరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అత్యున్నత పదవిలో ఉన్న వారికే రక్షణ కరువైందని, కేవలం దళితుడు కావడం వల్లే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని అన్నారు. దాడి చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని, ఇకపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన తరమైన చట్టాలను అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నగిరిపాటి యాదయ్య, ఎంఎస్పి మండల అధ్యక్షులు ముళ్ళపల్లి నరసింహులు, దూరి చిన్న, వెలగచర్ల వెంకటయ్య, లేబాకు రవి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కవచం 'శక్తి'యాప్



కడప, అక్టోబరు 17, ప్రభాతవార్త:
జిల్లా పోలీసు యంత్రాంగం మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలలు మరియు కళాశాలల్లో 'శక్తి' యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీం మహిళా ఎస్సై శాంతమ్మ తెలిపారు. ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత మరియు దానిని ఎలా ఉపయోగించాలనే దానిపై కడప నగరంలోని అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తియాప్ డౌన్‌లోడ్ చేసే విధానం వివరించి మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేయించారు.

### శక్తి యాప్ ఎలా ఉపయోగించాలి

ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నప్పుడు శక్తి యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చన్నారు. ఎస్ఓఎస్ బటన్, డయల్ 112కు కాల్ చేసిన కేవలం 10 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100/112, చైల్డ్‌లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930, సైబర్ మిత్ర, ప్రతి మహిళా, బాలిక తమ భద్రత కోసం ప్రభుత్వం కల్పించిన చట్టాలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి వారిని చైతన్యవంతులను చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.సుధాకర్‌రెడ్డి, హెచ్‌అండ్ ఎస్ కోఆర్డినేటర్ శిరీష, కళాశాల అధ్యాపకులు సుభాషిణి, పరిమళకుమారి, ఎనిర్మల, నిఖిత, స్వరూపరాణి, కళాశాల విద్యార్థినిలు, శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీలో సొంత వనరులను సమకూర్చుకోవాలి




దువ్వూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
గ్రామపంచాయతీలు అభివృద్ధి కావాలంటే అక్కడ పనిచేసే సిబ్బంది, సర్పంచ్ లు కలిసి సొంత ఆదాయ వనరులను కల్పించుకోవాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవన్ లో 2025-26వ సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చెందాలంటే పంచాయతీలో ఉన్న వివిధ వనరులను వినియోగించుకోవాలన్నారు. మార్కెట్, రవాణా తదితర వాటిపై పన్నులు రాబట్టుకునే విధంగా చూడాలన్నారు. అలాగే ఇంటి పన్ను, కులాయి పన్నులు 100 శాతం వసూలు అయితే కొద్ది మేర గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతున్నారు. ఆ విధంగా సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు కలిసి ప్రణాళికలు సిద్ధం చేసుకుని గ్రామీణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సుబ్రహ్మణ్యం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం



రైతులకు ఉచిత మందులు పంపిణీ చేస్తున్న పీలేరు లయన్స్ క్లబ్ మహేష్

పీలేరు అక్టోబర్ 17 ప్రభాతవార్త:
పీలేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిఆర్ నాగబాలాజీ తెలిపారు. శుక్రవారం పీలేరు మండలం, కావలిపల్లి పంచాయతీ, మద్దెలచెరువు పాలెంలో ఈ ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. శిబిరానికి రైతులు తీసుకువచ్చిన సుమారు 70 పశువులకు డాక్టర్ మునిచంద్రా రెడ్డి, సిబ్బంది వైద్య చికిత్సలు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ టి.వి.ఎస్.ఆర్.కె.వి. ప్రసాద్ అందించిన ఇతోధిక సాయంతో పశువుల కోసం మందులు, మినరల్, మిక్చర్ వంటివి రైతులకు అందజేశారు. ఈ వైద్య శిబిరములో పీలేరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిఆర్ నాగ బాలాజీ, పూర్వ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సురేంద్రనాథ రెడ్డి, శశిధర్ రెడ్డి, సత్యం రెడ్డి, పురం సంబ్రమణ్యం, పామిడి మహేష్, సభ్యులు మెతుకు మనోజ్, రెడ్డి రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ దేవరాయలు వర్ధంతి




వేంపల్లె :అక్టోబర్ 17:(ప్రభాత వార్త)
దేశ భాషలందు తెలుగు లెస్స అని జాతి వైభవాన్ని ప్రపంచ నలుమూలలకు తెలియచెప్పిన విజయ నగర సామ్రాజ్య వీరుడు అఖండ భారత మహా వీరుడు ఎందరికో ఆదర్శంగా నిలిచిన ధీర దిగ్గజం శ్రీకృష్ణ దేవరాయలు అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ఆయన కార్యాలయంలో శ్రీకృష్ణ దేవరాయలు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ కృష్ణ దేవరాయలు 1509 ఫిబ్రవరి 4 న విజయనగర సింహాసనాన్ని అధిష్టించాడని చెప్పారు.1529 అక్టోబర్ 17 మరణించాడని అన్నారు. శ్రీకృష్ణ దేవరాయులు పాలనలో విజయ నగర సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకుందని చెప్పారు. శ్రీకృష్ణ దేవరాయలను తెలుగు, కన్నడ ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకడుగా అభిమానిస్తారని తెలియజేశారు. ఆంధ్ర భోజుడుగా సాహితీ సమరాంగణ సార్వభౌముడుగా కన్నడ రాజ్య రమారమణగా కీర్తింపబడ్డాడని రవిశంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగులయ్య, ఆంజనేయులు నాయక్, బుజ్జమ్మ, రామసుబ్బయ్య, నాగిరెడ్డి, భాష పాల్గొన్నారు.

# నమ్మకాన్ని నిలబెట్టు కుంట..

సుండుపల్లి, అక్టోబర్ 17 ,ప్రభాతవార్త :



మండల క్లస్టర్9కు ఏకగ్రీ వంగా ఎన్నికైన ఎల్ వి రమణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకముంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్ను కొన్న టీడీపీ కార్యకర్తలకు నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన ఈ బాధ్యతను మరచి పోకుండా ప్రజలకు అన్నివేళల అందుబాటులో ఉంటానని తెలియజేసారు. రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్ మోహన్ రాజుకు సుండుపల్లె మండల అధ్యక్షుడు కళ్ళే. రెడ్డెప్పకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపాడు.

# నాగదేవత ప్రారంబోత్సవం



సుండుపల్లి, అక్టోబర్ 17 ,ప్రభాతవార్త :
మండల పరిధిలోని కంచిపాటివాండ్లపల్లి నూతనంగా నిర్మించిన నాగదేవత ప్రారంబోత్సవానికి హాజరైన తెలుగుదేశం రాష్ట్రకార్యదర్శి చప్పిడి. మహేష్ నాయుడు, ఆయన సోదరుడు చప్పిడి.రమేష్ నాయుడు.వీరు ఇరువురు అమ్మవారికి పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ అభివృద్ధి కొరకు 20,000 రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ నాయుడు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు దేవుని పట్ల ఉన్న భక్తిని కొనియాడారు. చప్పిడి బ్రదర్స్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ మరియు అసెంబ్లీ జనసేన అధ్యక్షుడు రామ శ్రీనివాస్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం




కలసపాడు, అక్టోబర్17 ప్రభాత వార్త:
గ్రామ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న ఉపాధ్యాయులు సి.వెంకటరెడ్డి, కె.వెంకటసుబ్బారెడ్డి అభినందనీయులని ఎంఈఓ ఎస్.మస్తాన్ వలి, ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాజుపాలెం గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీలలో స్థానచలనం పొందిన సి.వెంకటరెడ్డి, కె.వెంకటసుబ్బారెడ్డి ల సన్మాన కార్యక్రమం శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కే.రంగనాయకులు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మస్తాన్ వలి,రమణారెడ్డి లు మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం వృత్తి పట్ల నిబద్ధత కలిగి మండలంలోని మంచి ఉపాధ్యాయులుగా పేరొందిన వెంకటరెడ్డి,వెంకటసుబ్బారెడ్డి పాఠశాల అభివృద్ధిలోనూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంలోనూ వారు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాలకు మౌలిక వసతులు సమకూర్చడంలో వీరు చూపిన చొరవ ఆదర్శనీ యమ న్నారు.గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వ ఉపాధ్యాయుల పట్ల విశ్వాసముంచి గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ బడులకే పంపాలన్నారు. సన్మాన గ్రహీతలు వెంకటరెడ్డి,వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులు అందించిన సహకారం, చూపిన అభిమానం మరువలేనిదన్నారు. ముఖ్యంగా కాంట్రాక్టర్ పోకల మల్లికార్జునరెడ్డి పాఠశాలకు సహకారం అందించడంలో తమకు ఎప్పుడు అండగా నిలిచే వారన్నారు. తమపై అభిమానంతో ఇంతటి ఘన సన్మానాన్ని ఏర్పాటుచేసిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కరీముల్లా, గ్రామపెద్దలు పోకల రామకృష్ణారెడ్డి,పోకల సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు రమణయ్య రవి ప్రతాపరెడ్డి మరియు ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి, నాగిరెడ్డి,శేఖర్ బాబు సత్యనారాయణ,బి.ఎన్.వి ప్రసాద్, జి.రమణారెడ్డి,బాలచెన్నయ్య, శివారెడ్డి,వినోద్ కుమార్, బాలరాజు నాయక్,విజయభాస్కర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి వేడుకలు..



బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 17 ప్రభాతవార్త:
మండల కేంద్రంలో శ్రీకృష్ణదేవరాయలు అన్నదాన సత్రం లో 496 వర్ధంతి సందర్భంగా శ్రీ కృష్ణదేవరాయ బలిజ తెలగ ఒంటరి కాపు సంఘం అధ్యక్షుడు,కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటాన్ని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల పాలన స్ఫూర్తిదాయకం ఆదర్శనీయమైన పాలకులని వారన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ అని కేవలం మాటల్లో కాదు ఆచరణలో చూపించిన రాజు శ్రీకృష్ణదేవరాయలు రాజులలో రాజు కవులలో కవి, తెలుగు భాషకు స్వర్ణ యుగం తెచ్చిన మహానుభావుడు శ్రీకృష్ణదేవరాయలు అలాంటి మహా నాయకుడికి నివాళులర్పించడం చాలా సంతోషంగా ఉందని వారున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల కొండయ్య, అంబిశెట్టి వెంకట సుబ్బయ్య, కొక్కు రవి రాయల్ , కోనేటి వీర నాగరాజు రాయల్, దరిమిశెట్టి రమణయ్య , ఆరవ శేఖర్ రాయల్, ఆకుల చరణ్,ఆకుల సంతోష్ కుమార్, కటారి శివ, ఆకుల వీరయ్య, పసుపులేటి వెంకట సుబ్బయ్య, యల్లయ్య, భూమిరెడ్డి రమణమూర్తి తదితరులు ఉన్నారు.

# పంచాయతీల అభివృద్ధికి ఆదాయ వనరులను గుర్తించాలి



రాజుపాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో ఆదాయ వనరులను గుర్తించి పన్నులను రాబట్టి పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో రామనాథరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయితీల అభివృద్ధి పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో రామనాథరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, గ్రామ సచివాలయ అధికారులకు శిక్షణను ఇచ్చారు. రీసెర్చ్ పర్సన్ చంద్రశేఖర్ రెడ్డి గ్రామపంచాయతీలలో ఆదాయ వనరులు పన్నులు, ఖర్చులు వంటి వాటిపైన శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి షాకీర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం.



మైదుకూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
మైదుకూరు మండలంలోని శివపురం గ్రామంలో గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం (ఆర్ ఎ డబ్ల్యూ ఈ పి)లో భాగంగా డిఏటిటి సెంటర్ ఉటుకూరు సమన్వయకర్త డాక్టర్ కృష్ణ ప్రియ ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎస్.వి వ్యవసాయ కళాశాల విద్యార్థులు పార్టీసెపరేటెడ్ రూరల్ అప్రైజర్ ( పి ఆర్ ఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా, పిఆర్ఏ రైతు సోదరులకు అవకాశాన్ని అందిస్తుందని, ఒకరి నుండి ఒకరు నేర్చుకోవడంలో సహాయ పడుతుందని మరియు స్వీయఆధారిత కార్యక్రమాలను ప్రేరేపిస్తుందని, అలాగే ఈ పద్ధతి దరఖాస్తును అనుమతిస్తుంది మరియు పిఆర్ఏ పద్ధతులు సేకరణను సులభతరం చేస్తాయని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, శివపురం గ్రామానికి సంబంధించిన సామాజిక మ్యాప్ మరియు వెన్ రేఖాచిత్రం ప్రదర్శించబడ్డాయి. అదేవిధంగా, ట్రాన్సెక్ట్ వాక్ నిర్వహించారు. గ్రామంలోని రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గవాయ్ మీద జరిగిన దాడి అమానుషం



రాజుపాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
ఇటీవల సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ మీద జరిగిన దాడి అమానుషమని, అప్రజాస్వామ్యం అని దాడి చేసిన వారిని వారి వెనక ఉన్న శక్తులను కఠినంగా శిక్షించాలని శుక్రవారం మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పవన్ నరసింహులు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఇంచార్జ్ ఆర్ఐ, విఆర్ఓ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇటువంటి సంఘటన జరగటం అమానుషమని, ఈ దాడి చేసిన వ్యక్తిని, ఆయన వెనుక ఉన్న శక్తులను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగులయ్య, మారయ్య, చిన్నయ్య, పాములేటి తదితరులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయిపై దాడి అనాగరికం



జమ్మలమడుగు, అక్టోబరు 17, ప్రభాతవార్త:
భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడి అనాగరిక చర్య అని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నామన్నారు. రాజ్యాంగం కంటే ముందే దళితులను పశువులు కన్నా హీనంగా ఈ సమాజంలో చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గవాయిపై దాడిని నిరసిస్తూ అలాగే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని తెలిపారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు హరికృష్ణ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు. ఆయనపై జరిగిన దాడి అప్రజాస్వామికమని అది రాజ్యాంగం మీద జరిగిన దాడి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు సుబ్బిగాళ్ల నరసింహులు, ఎంఆర్‌పీఎస్ జమ్మలమడుగు మండల అధ్యక్షులు చెవిటి ఓబులేసు, ఎంఎస్‌పీ జమ్మలమడుగు మండల అధ్యక్షులు మబ్బు గురప్ప, సీనియర్ నాయకులు ఉప్పలపాడు రామకృష్ణ, పాపోడు, రాజశేఖర్, కన్నెలూరురవవి, ఉసెను రాజు, గొరిగనూరు గిరి, రాముడు, శశి, ఒంటిమిద్ద ఓబయ్య, రాము, గురప్ప, బుడగజంగం నాయకులు నల్లప్ప, సుంకయ్య, కల్యాణ్. శివయ్య, కల్యాణ్, మల్లికార్జున, జానూ, బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఎన్టీఆర్ గృహాలకు కేటాయించాలి



బద్వేలు, అక్టోబర్ 17, ;ప్రభాతవార్త
బద్వేలు రెవెన్యూ డివిజన్ గోపవరం మండలం గోపవరం రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 1557 లో ఉన్న హెచ్చరిక బోర్డును తొలగించి అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి 3 సెంట్ల చొప్పున కేటాయించి "ఎన్ టి ఆర్" గృహాలకు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్, చంద్రశేఖర్ జిల్లా కమిటీ మెంబర్ కె, జకరయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం 1557 లో ఉన్న 15 ఎకరాలలో హెచ్చరిక బోర్డును తొలగించి ఎన్ టి ఆర్ గృహాలకు కేటాయించాలని ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారికి ఆ పార్టీ బృందం వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం 1557 సర్వే నెంబర్ స్వాధీనం చేసుకోవాలన్నారు .ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా రెవెన్యూ అధికారులు కాపాడారని సంతోషించాము కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ఆయన ప్రశ్నించారు. పేద ప్రజలు, దళితులు మైనారిటీలు వెనుకబడిన వర్గాలకు తక్షణమే ఆ భూమిని పంచాలని లేనట్లయితే పేద ప్రజలతో భూ పోరాటం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయల కు నివాళులర్పించిన బలిజ సంఘం నాయకులు

బద్వేలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త
రాయలసీమను రతనాలసీమగా మార్చిన శ్రీకృష్ణదేవరాయల వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని బలిజ సేవా సంఘం కార్యాలయంలో ఘన నివాళులర్పించారు. ఇందులో భాగంగా కృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు బలిజ సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ ఆయన పాలన గురించి, ఆయన ప్రజలకు చేసిన సేవలు గురించి కొనియాడారు. ప్రతి ఒక్క పాలకుడు కృష్ణదేవరాలను ఆదర్శంగా తీసుకుని పరిపాలించినప్పుడే ప్రజలందరూ సంతోషంగా ఉండగలరన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొర్రపాటి సురేంద్ర, ప్రధాన కార్యదర్శి: కుంకుల వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్: హనుమంతు బాల నరసింహులు, గౌరవ అధ్యక్షులు: ఆవుల శ్రీనివాస్ రావు , ట్రెజరర్ : వైలెట్ శ్రీనివాసులు, పట్టణ డెవలప్మెంట్ అధ్యక్షులు: నాన్నబాల వెంకటేశ్వర్లు ,ఉప్పలపాటి వెంకట సుబ్బయ్య, పెద్ది సుధాకర్, సురే ప్రశాంత్, లకిడి విజయ్, తుడిమిళ్ళ వెంకటసుబ్బయ్య , పండుగల శ్రీనివాసులు, మనీ, గోగు రామయ్య, టీచర్ శంకర్, మువ్వ నరసింహులు, పండుగల రమణయ్య, వెంకటేశ్వర్లు కొంతమంది పెద్దలు పాల్గొన్నారు



# టిడిపి రాజంపేట గ్రామీణ అధ్యక్షునిగా రవికుమార్

రాజంపేట,అక్టోబర్17 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాజంపేట గ్రామీణ మండల అధ్యక్షునిగాదిగువ బసినాయుడు గారిపల్లెకు చెందిన మేడికొండ రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం రాజంపేట మండలం, రాజంపేట అర్బన్ పార్టీ కమిటీల ఎన్నిక స్థానిక ఏబి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో రాజంపేట నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు, పార్టీ పరిశీలకుడు చిట్టిబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. మండలంలోని పార్టీ నాయకులంతా హాజరయ్యారు. అధికారంలో ఉండడంతో పార్టీ పదవులకు కూడా డిమాండ్ పెరిగింది. ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఎక్కువగా పార్టీ పదవుల కోసం పోటీ పడ్డారు. ఫలితంగా ఒక దశలో టెన్షన్ వాతావరణం నెలకొంది. అయితే నేతల మధ్య సయోధ్య తర్వాత కమిటీలను ప్రకటించారు. గ్రామీణ అధ్యక్షుడిగా మేడికొండ రవికుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శిగా సుబ్బరాజు, మండల క్లస్టర్ ఇన్చార్జిగా దగ్గుపాటి వెంకటేశ్వర్లు, రాజంపేట అర్బన్ అధ్యక్షునిగా ప్రస్తుతం ఉన్న దగ్గుపాటి సుబ్రహ్మణ్యం (మణి)ను మరలా కొనసాగించారు. ప్రధాన కార్యదర్శిగా కొలిమివీదికి చెందిన అడపాల శ్రీనివాసులు ఎంపికయ్యారు. రాజంపేట అర్బన్ క్లస్టర్ ఇంచార్జ్ గా కొల్లి రెడ్డయ్య నాయుడు ఎంపిక అయ్యారు. వీటితో పాటు వివిధ కమిటీలకు ఎంపిక ఏకాగ్రీవంగా జరిగింది.

# పత్రికా స్వేచ్ఛపై దాడులను ఆపాలి

### ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్

బద్వేల్ అర్బన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :
పత్రిక స్వేచ్ఛపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని పలువురు జర్నలిస్టు కోరారు, సోదాల పేరుతో పోలీసులు పత్రిక స్వేచ్ఛపై చేస్తున్న దాడులను ఆపాలని బద్వేల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజా సంఘాలవారు కోరారు. శుక్రవారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయంలో ఏ.వో ఉదయ భారతి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజికుంట మోహన్ కృష్ణ, శేఖర్ రెడ్డి, రాజా,రఘు రామిరెడ్డి, వెంకటేష్,వి.వి, రమణ, అరుణ్, అనిల్, బాలు, రహీం, కిషోర్, నాగరాజు,సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, ముడియం చిన్ని, తోపాటు పలువురు యూనియన్ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వయసుతో పాటు అందమూ పెరుగుతుంది



సాధారణంగా ఎదుటివారి మొహం చూసి వాళ్ల వయసును అంచనా వేయచ్చు. అయితే అన్ని సందర్భాల్లోనూ ఇది సాధ్యం కాకపోవచ్చు. కొంత మంది వయసు పెరిగినా సరే.. నవయవ్వనంగా కనిపిస్తుం టారు. తీరా వాళ్ల అసలు వయసేంటో తెలుసుకొని ఆశ్చర్యపోవడం మన వంతవుతుంది. చైనా బ్యూటీస్ ఇదే కోవకు చెందుతారు. వయసుతో పాటు అందమూ పెంచుకుంటూ పోతున్నా ఈ ముద్దుగుమ్మల సౌందర్య వెనుక.. ప్రాచీన కాలం నాటి సౌందర్య పద్ధతులున్నాయట! మరి, అవేంటో మనమూ తెలుసుకుందాం రండి.,.



**ముత్యపు పొడితో మెరుపు ...** ముత్యాల్ని మనం జ్యూయలరీలో భాగంగానే చూస్తాం.. కానీ చైనా మహిళలు వీటిని సౌందర్య పోషణలో భాగం చేసుకుంటారట! చర్మాన్ని మెరిపించే గుణాలు వీటిలో ఉండడమే ఇందుకు కారణం. ముత్యాల్ని మెత్తగా పొడి చేసుకుని.. ఆ పొడిని ఫేస్‌ప్యాక్స్‌లో ఉపయో గించడం, ఫేషియర్స్‌లో భాగం చేసుకోవడం.. వంటివి చేస్తుంటారట! ఇక ఈ పొడితో ఉండే అమైనో ఆమ్లాలు, ఖనిజాలు కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించి.. చర్మ కాంతిని పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు పెంచడంలో సహకరిస్తాయి. అంతేకాదు.. చర్మానికి సాగే గుణాన్ని అందించి.. ముడతలు, గీతలు ఏర్పడకుండా చేసే గుణాలూ ఈ పొడిలో పుష్కలంగా లభిస్తాయంటున్నారు నిపుణులు. అయితే మన దగ్గర కూడా కొంతమంది ముత్యపు పొడిని ఫేషియల్స్‌లో భాగంగా వాడడం చూస్తుంటాం. కానీ చైనా యువతుల మాదిరిగా ఇతర బ్యూటీ ట్రీట్‌మెంట్లలోనూ దీన్ని వాడడం వల్ల సమన్వంగా మెరిసిపోవచ్చని సౌందర్య నిపుణులు సలహా ఇస్తున్నారు.



**అందానికి రైస్ వాటర్...** బియ్యం కడిగిన నీటిని మనలో చాలామంది బయటపడేస్తుంటారు. కొంతమంది మాత్రం తమ సౌందర్య పోషణలో భాగం చేసుకుంటుంటారు. కానీ చైనా మహిళలు మాత్రం వీటిని సౌందర్య పోషణలో భాగంగా వాడుతుంటారట! యుక్త వయసు నుంచే వారికి ఇదో అలవాటుగా మారిపోతుందని అక్కడి సౌందర్య నిపుణులు చెబుతున్నారు. వీటితో రోజూ ముఖాన్ని శుభ్రం చేసుకోవడం, టోనర్‌గా ఉపయోగించడం.. వంటివి చేస్తుంటారట! ఈ నీళ్ల చర్మంలో పిహెచ్ స్థాయిల్ని బ్యాలన్స్ చేసి.. చర్మ రంధ్రాల్ని బిగుతుగా మార్చుతాయి. అలాగే చర్మానికి మెరుపునూ అందిస్తాయి. తద్వారా నవయవ్వనంగా కనిపించవచ్చు.



**గుహ షా.. జేడ్ రోలర్ ! ..** ఈ రోజుల్లో చాలామంది తమ అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడానికి కొన్ని రకాల టూల్స్‌ని ఉపయోగిస్తున్నారు. గుహషా, జేడ్ రోలర్.. అందులో కొన్ని! అయితే నిజానికి ఇవి చైనీయులు రూపొందించినవే! వాళ్లు ప్రాచీన కాలం నుంచే వీటిని తమ సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగిస్తున్నారని అక్కడి నిపుణులు చెబుతున్నారు. జేడ్/క్వార్ట్జ్.. వంటి సహజసిద్ధమైన స్టోన్స్‌తో తయారయ్యే ఈ టూల్స్‌తో చార్మనికి మర్దన చేసుకోవడం వల్ల.. చర్మానికి రక్తప్రసరణ మెరుగుపడు తుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు తొలగిపోవడమే కాదు.. ఉబ్బిన చర్మానికి సాంత్వన కూడా లభిస్తుంది. ఇక ఈ టూల్స్‌నీ ముఖంపై ఆయా భాగాల్లో మసాజ్ చేసుకునేలా విభిన్న ఆకృతుల్లో సౌకర్యవంతంగా రూపొందిస్తాయి.

## పెనగలూరులోనే టపాసులు విక్రయాలు జరగాలి

పెనగలూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త



మండలంలో దీపావళి సందర్భంగా టపాసులు విక్రయాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు పెనగలూరు ఉన్నత పాఠశాల మైదానంలోనే టపాసులు విక్రయించుకోవాలని తాసిల్దారు అమరేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ తెలిపారు. లబ్ధిదారులు మరి ఎక్కడైనా విక్రయాలు జరుపుకోవడానికి అనుమతి లేదన్నారు. అలా ఎవరైనా అతిక్రమించి వేరే ప్రాంతాలలో టపాసులు వ్యక్రియాలు జరిపితే తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తహసీల్దార్ హెచ్చరించారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ

తంబళ్లపల్లె అక్టోబర్ 17 ప్రభాతవార్త ః




సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ముందు నల్లజెండాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, జిల్లా ఇంచార్జ్ కోట డానియల్ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వై. గంగాధర్, వేటా మల్లికార్జున ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు క్రాస్ రోడ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై దాడి చేసిన కిషోర్‌ను అరెస్టు చేయాలని తాసిల్దార్ కార్యాలయం చేరుకొని నిరసన వ్యక్తం చేసి అనంతరం డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపి దీన్నె మల్లికార్జున, సుధాకర్, లక్ష్మయ్య, వెంకటరమణ, నరసింహప్ప, కదిరెప్ప, హరిబాబు, పాపి రెడ్డి గారి పల్లె హరిబాబు, పకీరప్ప, రమణప్ప, కృష్ణమ్మ, గోవిందు, వెంకట్ రమణ, భాస్కర్ నాయుడు, వెంకటరమణ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు ట్రాన్స్ఫార్మర్లతో లోవోల్టేజ్ సమస్యకు చెక్

తంబళ్లపల్లె అక్టోబర్ 17 ప్రభాతవార్త ః



మండలంలో 5 ఎం.వి.ఎ అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు విద్యుత్ శాఖ డి.ఈ గంగాధరం తెలిపారు. గురువారం ఆయన కోసువారిపల్లె విద్యుత్ సబ్స్టేషన్ లో 5 ఎమ్ వి ఏ అదనపు కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్‌కు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కుక్కరాజుపల్లి, కన్నెమడుగు విద్యుత్ సబ్స్టేషన్లలో ఇప్పటికే 5 ఎంవిఏ అదనపు ట్రాన్స్ఫార్మర్‌లు ఏర్పాటు జరిగిందని రాబోయే రోజుల్లో మండలంలోని తంబళ్లపల్లె, గోపిదిన్నె సబ్ స్టేషన్లలో సైతం ఈ అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి మండలంలో లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి గోవిందరెడ్డి, ఏఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్ శేషుబాబు, లైన్ ఇన్స్పెక్టర్ లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్లు శంకర, ఇంతియాజ్, శ్రీకాంత్, సివి రమణ, రాజశేఖర్, ప్రసాద్, హరి విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టీచర్ల పదోన్నతి పై సమగ్రమైన విచారణ చేయాలి

ఎడ్యుకేషన్ అక్టోబర్ 17 ప్రభాత వార్త :



ప్రభుత్వంచే గుర్తింపు పొంది నడపబడుతున్న ఏయిడెడ్ పాఠశాలలోని యాజమాన్యం గతంలో తమకున్న అధికారాలను అడ్డం పెట్టుకొని అనధికారిక అన్ ఏయిడెడ్ టీచర్లను హెచ్‌ఎంలుగా నియమించుకుని అవినీతికి తెరలేపారని,అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న లు ఆరోపించారు. అర్హత గల ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులుగా, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని కానీ ఆ ఉత్తర్వులను అమలుపరచకుండా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు వాపోయారు. అన్ ఏయిడెడ్ సిబ్బంది హెచ్‌ఎంలుగా ఉండటం వల్ల పాఠశాలలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, విద్యాశాఖ నియమ నిబంధనలను తుంగలోకి దిక్కుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన జీవోలను అమలుపరచకుండా ఆర్జేడి మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని వారు ఆరోపించారు. ఆర్డర్ కాపీలను మరియు కంప్లైంట్స్ లను దాచిపెట్టడం మరియు మధ్యాహ్న భోజనంలో దోచుకోవడం మాత్రమే తమ పనిగా ఏయిడెడ్ యాజమాన్యం పనిచేస్తుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు గత విద్యాశాఖ అధికారులు ఇచ్చిన జీవోలను అమలు చేస్తూ ఏయిడెడ్ పాఠశాలలో సీనియర్లుగా పనిచేస్తున్న వారికి హెచ్‌ఎంలుగా ప్రమోషన్ లు ఇవ్వాలని లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు.

## న్యాయం చేయాలంటూ బాధితుల మొర

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త



జక్కా జ్యోతి ఫుడ్స్ వ్యాపారం నిర్వహిస్తూ పెట్టుబడి పెడితే లాభం వస్తుందని నమ్మించి మోసం చేసిన జక్కా పెద్దన్నపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన సంస్థలో పెట్టుబడి పెడితే తమకు భాగస్వామ్యం కల్పిస్తామని తెలిపారని, ఆ మాటలు నమ్మి పెట్టుబడి పెడితే మొదట్లో కొంత వడ్డీ చెల్లించారని తెలిపారు. కాగా లక్షల రూపాయల పెట్టుబడి పెట్టిన తర్వాత ఆయన పరారయ్యారని వివరించారు. ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీ, చిలకలూరిపేటకు చెందిన శ్రీనివాసరావు, నందలూరుకు చెందిన శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబరు 17 ప్రభాతవార్త:



అనారోగ్య పరిస్థితులతో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు రూ.45,05,745 లక్షలను సిఎం సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబసభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తూ తానున్నానని భరోసా కల్పిస్తున్న సిఎంకి ప్రజలందరూ అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి,టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు,మైనారిటీ నాయకులు బేపారి గౌస్ బాషా, కౌన్సిలర్ కమాల్ బాషా, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, వద్ది ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## దేవేంద్రపై ఫోక్సో కేసు నమోదు

గాలివీడు, అక్టోబర్ 17(ప్రభాతవార్త):

బాలికమృతికి కారకుడైన శీలం దేవేందర్‌పై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ప్రేమ పేరుతో బాలికను వేధింపులకు గురిచేసి ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించిన దేవేందర్‌పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేవేందర్‌ను కోర్టు ద్వారా కస్టడీలోకి తీసుకుంటే ఈ ఘటనలో ఎవరెవరు పాత్ర ఉందేది తెలుస్తుందన్నారు.

## దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి

రామసముద్రం,అక్టోబర్17 ప్రభాతవార్త



మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం. అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోటా డానియల్ మాదిగ సూచనల మేరకు జిల్లా అధ్యక్షులు రవీంద్రబాబు మాదిగ, సీనియర్ నాయకులు రాజేష్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఖండిస్తూ. మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్,ఎంఎస్ఎఫ్, ఎంవైఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ సర్కిల్ నుండి నల్ల జెండాలతో నిరసన, ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ రెడ్డెప్ప వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. న్యాయమూర్తిపై దాడి అప్రజాస్వామ్యమని సుమోటో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంగాధర్, ఎంఎస్పి సీనియర్ నాయకులు కొండప్ప, ఎంఎస్పి మండల ప్రెసిడెంట్ సుధాకర్, విహెచ్పిఎస్ మండల ప్రెసిడెంట్ విశ్వనాథ్, ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, ఎంఎస్ఎఫ్ ప్రెసిడెంట్ భాస్కర్, మైనార్టీ నాయకులు చాంద్ బాషా, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు అశోక్, యువసేన నాయకుడు ప్రశాంత్, యువసేన ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, నవీన్‌కుమార్, శివ, నాగ, నరసింహులు, బాలాజీ, మంజు, హరిబాబు, శశికుమార్, నరేంద్ర, రంజిత్, హరి, వెంకటేష్, వాసు,రెడ్డి పాతూరు రామచంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆదాయాల వనరులపై అవగాహనా సమావేశం

గాలివీడు, అక్టోబర్ 17(ప్రభాతవార్త):



గ్రామ పంచాయతీల స్వీయ ఆదాయ వనరులను పెంపొందించడంపై అవగాహనా సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో 17, 18వ తేదీల్లో రెండు రోజుల పాటు మండల ప్రాజెక్టు అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓఎస్ఆర్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల స్వీయ ఆదాయ వనరులను పెంపొందించడం, ఆస్తుల నిర్వహణ, భూముల లీజు విధానాలు, బజార్ల నిర్వహణ, పన్నుల వసూలు, టోల్‌ఫీజు, వాణిజ్య భవనాల అద్దెలు వంటివి సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. గత సంవత్సరంలో మండలంలోని గ్రామ పంచాయతీల ద్వారా సుమారు 40 శాతం ఆదాయం స్వీయ వనరుల ద్వారా పొందినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం మండలంలోని 1824 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను సరైన విధంగా వినియోగించేందుకు గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, స్టాఫ్ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## లాయర్‌పై కేసు నమోదు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పీలేరు అక్టోబర్ 17, ప్రభాతవార్త:

న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ పీలేరు మండల అధ్యక్షులు గండికోట రెడ్డికుమార్, ఎంఎస్పి అధ్యక్షులు ఇంగ్లే బాలసుబ్రమణ్యం, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మచ్చ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, విహెచ్ఎస్ నాయకులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, వీహెచ్‌పిఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ రామమోహన్ రెడ్డిలు మీడియాతో మాట్లాడుతూ న్యాయమూర్తి గవాయ్‌పై లాయర్ ప్రశాంత్ కిషోర్ కాళ్ల సూ తో ప్రత్యక్ష దాడి చేయటాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసి అక్కడ నుండి పాత బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి దాడులు జరగకుండా ప్రతిష్ట చర్యలు చేపట్టాలని ఎంఆర్పిఎస్ మందకృష్ణ మాదిగ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి సీనియర్ నాయకులు రాచపల్లి వెంకటరమణ, దండు వెంకటరమణ, మురళి, ఎంఎస్పీ మండలం ఉపాధ్యక్షులు జానీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్‌పై ఆరోపణలు అవాస్తవం



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

మునిసిపల్ మాజీ చైర్మన్ కొడవలి శివప్రసాద్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం నిమనపల్లి సర్కిల్ టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మదనపల్లి జిల్లా ప్రకటన రాబోతున్న నేపథ్యంలో మదనపల్లి మరియు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వం మరియు పట్టా భూముల విలువ అమాంతం పెరిగిపోవడంతో ఖాళీగా ఉన్న భూములపై కబ్జాదారుల కన్ను పడిందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్‌కు చిప్పిలి గ్రామ పరిధిలోని సురభి కాలనీ వద్ద 215/6 భూమి కలదన్నారు. అయితే పక్క భూమి యజమాని అయిన కోటకొండ మోహన్ మురళి అలియాస్ జిలేబి మోహన్ కొడవలి శివప్రసాదుకు చెందిన భూమిని కొంతమేర ఆక్రమించాడన్నారు. దీనిని మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్డుకోగా తనపై దౌర్జన్యం చేసి చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడని మోహన్ మురళి చెప్పడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. ఈ విషయంపై పార్టీ నాయకులు డీఎస్పీ మహేంద్రను కలువగా సదరు సర్వే నెంబరును పరిశీలించి వాస్తవాలను గుర్తించాలని రెవెన్యూ వారిని ఆదేశించారు. వాస్తవానికి తెలుగుదేశం పార్టీ అవినీతి, అక్రమాలు,దౌర్జన్యాలను సహించదన్నారు. సొంత పార్టీ వారినైనా నేరం రుజువైతే శిక్షించడం పార్టీ క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. దీంతో అసలైన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి,జనార్దన్ రెడ్డి,చిన్నం రాజశేఖర్, శ్రీనివాసులు, నరసింహులు, పిల్లి రవి, శివకృష్ణ, వెంకటరమణ, వేణు గోపాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి స్థలం భూకబ్జా యత్నం

సిద్ధవటం అక్టోబర్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ స్థలంపై భూకబ్జా యత్నం చేసిన వ్యక్తులపై గ్రామస్తులు అడ్డుకున్నారు మండలంలోని మాధవరం,1, 2,3 వార్డు గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాల శాఖరాజు పల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 425/1 ప్రభుత్వ స్థలంలో దాదాపు 5: సెంట్లు పైబడి స్థలంలో కొంతమంది స్థానికులు జెసిపి యంత్రాలతో చదును చేసి భూకబ్జాయత్నం చేస్తుండగాన కొంతమంది అడ్డు తగలడంతో పారిపోయారని స్థానికులు తెలిపారు ప్రభుత్వ స్థలాలు భూకబ్జాయత్నం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారుఈ విషయమై స్థానిక మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు వివరణ కోరగా ప్రభుత్వ డీకేటి స్థలాలు నిరుపేదల ఇళ్ల స్థలాల పై భూకబ్జాయత్నం చేస్తే కఠినమైన చర్యలు తప్పవని ప్రభుత్వ వైద్యశాల స్థలం నందు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# ఏపీ పవర్ జేఏసీ సమ్మెకు దిగితే యుఈఈయు మద్దతు

రాజంపేట,అక్టోబర్17 ప్రభాతవార్త




రాజంపేట డివిజన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

ఏపీ పవర్ జేఏసీ సమ్మెకు దిగితే యుఈఈయు మద్దతు ఇస్తుందని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని, డిమాండ్ చేస్తూ, శుక్రవారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా, రాజంపేట డిఈ ఆఫీస్ వద్ద, పెద్ద ఎత్తున, విద్యుత్తు రెగ్యులర్, కాంట్రాక్ట్, కార్మికులు, స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు, చిట్వేల్. రవికుమార్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ రాష్ట్ర నాయకులు కనపర్తి కిరణ్, జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ దానికి ఉన్న అడ్డంకులు ఏమిటి, నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంస్థకు 192 కోట్లు మిగులుతాయన్నారు.వేతన వ్యత్యాసాలను సవరించవచ్చని, పీస్ రెట్ వర్కర్లకు కనీస వేతనం చెల్లించవచ్చనీ ,సంస్థకు కూడా ప్రయోజనమే యాజమాన్యానికి వచ్చిన ఇబ్బందులు ఏమిటి అని ప్రశ్నించారు. సంస్థలో విలీనం వల్ల కార్మికులు లెక్క కట్టి దీనివల్ల సంస్థకు లాభం అంటుంటే నష్టం వచ్చే పనుల వైపు యాజమాన్యం, ప్రభుత్వాలు ఎందుకు మొగ్గు చూపుతున్నాయనీ ప్రశ్నించారు. గ్రేడ్,కార్మిక ,ఉద్యోగుల పొట్టగొట్టే , విద్యుత్ సంస్థను ప్రైవేటు వారికి కట్టబెట్టే 9.10.25 న కేంద్రం ఇచ్చిన విద్యుత్ అమెండ్మెంట్ బిల్లును వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు పంది కాళ్ళ మణి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, ఎరుకల రెడ్డి, వి. సుబ్రహ్మణ్యం, రమేషు, సిహెచ్ నారాయణ, చంద్రరాజు, ఆనంద్,బాలకృష్ణ, సురేంద్ర, సుధాకర్, కులయప్ప, సుబ్రహ్మణ్యం, చైతన్య, నాగ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆయుధ పూజ వేడుకలు

రామసముద్రం అక్టోబర్ 17ప్రభాతవార్త

మండలంలోని సబ్ స్టేషన్ సుబ్రహ్మణ్యం పెట్రోల్ బంక్‌లలో శుక్రవారం పాలబత్తుల సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు, విద్యుత్ శాఖ డిఈఈ హరికుమార్, ఏఇ మస్తాన్ ఆధ్వర్యంల దసరా ఆయుధ పూజ వేడుకలు నిర్వహించారు, ఈసందర్భంగా సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలోఅమ్మవారికి పలురకాల పుష్పాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం తీర్థప్రసాధాలను ప్రజలకు, సిబ్బందికి అందజేశారు, వేడుకలలో,ఏడి హరికుమార్,ఎ ఈ మస్తాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా హయాంలోనే నకిలీ మద్యం తయారీ



విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మదనపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో నకిలీ మద్యం జోరుగా తయారైందని, వారే నకిలీ మద్యం విక్రయాలకు పాల్పడ్డారని టిడిపి నాయకులు విమర్శించారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మోడం సిద్ధప్ప, సుధాకర్, శశిధర్, నాగమణి, భారతి, బాలు స్వామిలు మాట్లాడుతూ గత వైకాపా పాలనలో రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యంతో పాటు గంజాయి విక్రయాలు జరిగాయన్నారు. అక్రమ మద్యం కేసులో ఇప్పటికి వైకాపా నాయకులు జైల్లో ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. మొలకల చెరువులో జరిగిన నకిలీ మద్యం తయారీలో టిడిపికి ఎలాంటి సంబంధం లేదని, నకిలీ మద్యం తయారీలో వైకాపా నాయకుల హస్తముందన్నారు. వారి హయాంలోనే తంబళ్లపల్లి నియోజకవర్గంలో పలు అక్రమాలు జరిగాయన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ నీతికి నిజాయితీకి మారుపేరన్నారు. పిపిపి విధానంతోనే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంక్షేమం అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు విమర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విభజన హామీలను అమలుచేయాలి

డాక్టర్ ఎస్ కె బాషా

మదనపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త



రాయలసీమ అభివృద్ధి చెందాలంటే విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె బాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు ఇస్తామన్న నిధులను విడుదల చేయాలని కోరారు. ఉపాధి, ఉద్యోగాల కల్పన లో పెద్ద పీట వేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా స్పెషల్ స్టేటస్‌తోనే రాయల సీమ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్ర విడిపోయి దశాబ్ద కాలం పైబడిన కూడా ఇప్పటికీ విభజన హామీలు అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం మొండి చేయి చూపుతోందన్నారు. జీఎస్టి సేవింగ్స్ సామాన్యులకు అందె విదంగా ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ముఖ్యం గా రాయలసీమ లో పేదరికం పోగొట్టి అభివృద్ధి జరగాలంటే సాగు నీరు, ప్రాజెక్టులు పరిశ్రమలు, ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వైద్య సేవలను పేదలకు అందు బాటులో తీసుకు రావడానికి మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించే విధంగా కేంద్రం సూచించాలన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై మొగ్గు చూపాలి



రైతులతో మాట్లాడుతున్న దృశ్యం

కె.వి.పల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలో రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై దృష్టి పెట్టాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ సూచించారు. శుక్రవారం అయ్యవారిపల్లి, చింతపర్తి, నగిరిమడుగు పంచాయతీల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో సాగు చేసిన 365 రోజుల కూరగాయల మోడల్, నిరంతర ఆదాయం వచ్చే మోడల్, 32 రకాల విత్తనాలతో వేసిన పిఎండిఎస్, అలాగే వరి మోడల్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, ఈ మోడల్స్ ద్వారా ఎంత ఆదాయం లభించిందీ, ఎంత పెట్టుబడి తగ్గిందీ గురించి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా రబీ డ్రై సోయింగ్ పై రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ ఆదిత్య రామ్, జిల్లా మార్కెటింగ్ జూనియర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ పవన్, మాస్టర్ ట్రైనర్ సుబ్బరామయ్య, స్వాతి, సావిత్రి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులకు ఈ కేవైసీ తప్పనిసరి

తంబళ్లపల్లె అక్టోబర్ 17 ప్రభాతవార్త ః



మండలంలోని ఉపాధి హామీ పనులు చేసుకునే లబ్ధిదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఎంపిడిఓ పట్నాయక్, ఉపాధి హామీ ఎంపిఒ అంజనప్ప కూలీలను కోరారు. శుక్రవారం మండలంలోని రేణుమాకులపల్లి, ఎద్దులవారిపల్లి పంచాయతీలలో ఏపీవో అంజనప్పతోపాటు టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు ఇంటింటికి తిరిగి ఈకేవైసీ చేయించడంతోపాటు వారికి ఈ కేవైసీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ప్రతి జాబ్ కార్డు హోల్డర్ కచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని లేదంటే ఉపాధి హామీ పనుల కల్పనలో భాగస్వామ్యం ఉండదని కావున కూలీలు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటల విధానాన్ని క్షేత్రస్థాయి పరిశీలన

సిద్ధవటం అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఆరుతడి పంటల విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల అభిప్రాయాలను రాష్ట్ర స్థాయి అధికారులు తీసుకున్నట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సిద్ధవటం మండలంలోని మాచుపల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ రిసోర్స్ పర్సన్ రామచంద్రం, రాజేశ్వరం నారాయణరెడ్డి పొలంలో ఆరుతడి పంటల సాగు విధానంలో వరి సాగు చేసిన విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ రెడ్డి పొలంలో 30 సెంటీమీటర్ల ప్లాస్టిక్ పైపు భూమిలో అమర్చి 15 సెంటీమీటర్ల వరకు రంధ్రాలు ఉన్నాయన్నారు. వాటి ద్వారా నీళ్ల ఏ సమయంలో ఎంత వాడాలనే విధానాన్ని రైతులు సులభతరంగా కనుక్కోవచ్చునన్నారు. అలాగే వీటి ద్వారా రైతుకు నీరు, కరెంటు ఆదా అవుతుందని, కలుపు నివారణ అవడంతో పాటుగా పురుగుల ఉధృతి అనేది తగ్గుతుందన్నారు. పిలకల సంఖ్య అధికంగా రావడం గమనించామని, సమయం కూడా ఆదా అవుతుందన్నారు. రైతులు పకృతి వ్యవసాయంతో అధిక లాభాలు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ ప్రాజెక్ట్ ఫీల్డ్ కన్సల్టెంట్, సాయి కృష్ణ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సింగరయ్య చిన్నక్క, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు సద్వినియోగం చేసుకోవాలి

కేవీపల్లె , అక్టోబర్ 17 ప్రభాతవార్త:



రీసెర్చ్ సెంటర్ ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం బి. వెంకటమోహన్, పీలేరు ఏడీఏ వై.వి. రమణరావు అన్నారు. శుక్రవారం కేవీపల్లెలో శ్రీ వినాయక ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం (బయోరీసెర్చ్ సెంటర్) ప్రారంభించారు. కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ పంటల రక్షణ, తెగుళ్ల నివారణకు అవసరమైన కషాయాలు, ద్రావణాలు, లింగ ఆకర్షణ బుట్టలు, పసుపుతెలుపు అట్టలు వంటి సేంద్రియ సాధనాలు, కిచెన్ గార్డెన్కు అవసరమైన విత్తనాలు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. ద్రవజీవామృతం, భీజామృతం లభిస్తాయని రైతులు సద్వినియోగం చేసుకుని ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయం చేయాలని కోరారు రైతులకు సీజన్ కు అనుగుణంగా పంట మార్పిడి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకి ఈ కేవైసీ తప్పనిసరి



సంబేపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన కూలీల ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని శుక్రవారం సంబేపల్లి ఏపీఓ రెడ్డి జవహర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పథక సంచాలకులు వెంకటరత్నం ఏపీడి మధుబాబు ఆదేశాల మేరకు మండలంలోని రెడ్డివారి పల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో పొలాలలో పనులు చేసే వారి వద్దకే వెళ్లి ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఇది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మండల వ్యాప్తంగా 16,427 మందిగాను 9024 మందికి ఈకేవైసీ చేసినట్లు తెలిపారు. 7403 మంది ఈ కేవైసీ పెండింగ్లో ఉన్నాయన్నారు. జాబ్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ కేవైసీ చేయించుకోకపోతే మీ జాబ్ కార్డ్ చెల్లుబాటు కాదన్నారు. ఉపాధి హామీ పనికి కానీ అనర్హులని తెలిపారు. జాబ్ కార్డు ఉన్నవారు స్వగ్రామంలో లేకపోతే ఫీల్డ్ అసిస్టెంట్ వద్దకు వెళ్లి పీకేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామ అన్నదాన కార్యక్రమం

కడప, అక్టోబర్ 17, ప్రభాతవార్త

అన్నదానం సమాదానం త్రి లోకేషు న విద్యతే" అనే సంకల్పం తో మాజీ ఎమ్మెల్యే కందుల శివానందరెడ్డి జ్ఞాపకార్థం రిమ్స్ నందు ప్రతి మంగళ, శుక్రవారంన అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కందుల విద్యాసంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం, తమ వారి వైద్య సహాయార్థం మరియు తమకు తెలిసిన వారిని పలకరించడం కోసం వచ్చి తమ దగ్గర ఉన్న డబ్బు సరిపోక ఇబ్బంది పడే వారికి సమయానికి ఆహార అందించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ, ఛైర్మెన్ మదన్‌మోహన్‌రెడ్డి, కందుల విద్యాసంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్రఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు.

చిట్వేలి, అక్టోబర్ 17,ప్రభాతవార్త :

శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి, అమ్మవారికి అర్చకులు మృత్యుంజయ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టు వస్త్ర, ఆభరణ, పుష్పాలతో ముగ్ధ మనోహరంగా అలంకరింపబడ్డ లోక పావణి శ్రీ భద్రకాళి అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక అభిషేక పూజలు, సామూహిక కుంకుమార్చన చేపట్టారు.కాగా ఏడాదిలో నిర్వహించే 12 అమావాస్య పూజల్లో భాగంగా; అక్టోబర్ 20 సోమవారం 2వ అమావాస్య పూజ హోమంను నిర్వహించినట్లు ఆలయ పెద్దలు తెలిపారు.

# సింగిల్ డెస్క్ ద్వారా పరిశ్రమల స్థాపనకు త్వరగా అనుమతులివ్వాలి

**రాయచోటి, అక్టోబర్ 17 : ప్రభాతవార్త**

సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సింగిల్ డెస్క్ విధానం క్రింద గడచిన త్రైమాసికంలో అందిన దరఖాస్తుల పరిష్కారం, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడచిన 45 రోజుల కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు, రెన్యువల్‌ను కోరుతూ మొత్తం పరిశ్రమల స్థాపనకు 967 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో వాటిలో 944 పరిశ్రమలకు అనుమతులు మంజూరు అయ్యాయని, మిగిలిన 23 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులపై నిర్దిష్ట గడువు లోపల తగిన పరిష్కారం ఇవ్వాలని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీల శాఖ, లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులను, బ్యాంకు అధికారులకు ఆదేశించారు. అలాగే చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి పెట్టుబడి రాయితీ, ఉత్పాదక మరియు సేవా రంగాల్లోని 8 యూనిట్లకు రూ.96.99 లక్షల విలువైన రాయితీల ప్రయోజనాలను కమిటీ ఆమోదం తెలిపింది.



PMEGP మరియు PM విశ్వకర్మ పెండింగ్ దరఖాస్తులను సంబంధిత బ్యాంకులు మంజూరు నివేదికలు వారం లోపల అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో నూతన పారిశ్రామిక విధానాల అమలు విధివిధానాలను వివరించిన జనరల్ మేనేజర్, పరిశ్రమల స్థాపనకు సహకరించవలసిందిగా అన్ని పరిశ్రమల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. కృష్ణ కిశోర్, డి. ఆర్.డి.ఏ పిడి నాగేశ్వరరావు, రాయచోటి మున్సిపల్ కమిషనర్ రవి, జెడ్ ఎం ఏపీఐఐసీ రమణ మూర్తి, జిల్లా రవాణా శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, దయా ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రతినిధి రాజశేఖర్, టెక్కిఅసోసియేషన్ ప్రతినిధి రామ్మూర్తి నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, డిఆర్డిఏ ఇతర పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిని టీడీపీ కైవసం చేసుకోవడం పక్కా



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిటెక్ రవి

**పులివెందుల, అక్టోబర్ 17 , ప్రభాత వార్త :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకోవడం పక్కా అని మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిల్ ను గెలిపించుకొని టీడీపీ జెండా ఎగురవేస్తాం అని పులివెందుల నియోజక వర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు సతీష్ కుమార్‌రెడ్డి వెంట ఉండే కార్యకర్తలకు ఎప్పుడూ కాల రాత్రులే మిగులుతాయన్నారు. తెలుగు దేశం పార్టీ లో ఉన్నపుడు సతీష్ రెడ్డి వెంటనడిచిన కార్యకర్తలకు ఆయన నిద్రలేని రాత్రులే గడిపేల చేశారు అని , ఇప్పుడు సతీష్ రెడ్డి వైసిపిలోనికి వెళ్ళిన తర్వాత ఆయన వెంట నడుస్తున్న కార్యకర్తలతో పాటు వైసీపీ నాయకులకు కూడా నిద్రలేని రాత్రులు మొదలయ్యాయని అన్నారు. వైసీపీలో మున్సిపల్ ఇన్చార్జి తో పాటు వచ్చే మున్సిపల్ ఎలక్షన్లలో వైసీపీ తరఫున టీడీపీ చైర్మెన్ గా దృశ్యంత్ రెడ్డిని బరిలో దించే పరిస్థితిలో ఉన్నారు. వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చి పులివెందులలో కూర్చున్న కూడా మున్సిపల్ ఎలక్షన్లలో టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని అందుకు తగిన ప్రణాళికలను ఇప్పటి నుంచే అమలు చేస్తున్నామన్నారు. నమ్మిన కార్యకర్తలకు న్యాయం చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. నీటి సంఘాలలో అలాగే జడ్పిటిసి ఎన్నికలలో ఎలాంటి స్ట్రాటజీని ఉపయోగించామో వచ్చే మున్సిపల్ ఎన్నికలలో కూడా అలాంటి విధానాన్ని ఉపయోగించి తప్పకుండా టిడిపి జెండాను పులివెందులలో ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దూరు వెంకటరామిరెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో టెక్నోహోలిక్స్ 2 కే 25




**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం టెక్నోహోలిక్స్ 2 కే 25 నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాండురంగన్‌రవి మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా మా కళాశాల వేదికగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు కళాశాల యాజమాన్యం వారి సహకారం లభిస్తుందని వివిధ పట్టణాల నుంచి ఆయా కాలేజీల విద్యార్థులు దాదాపు 800 మంది పాల్గొన్నారని తెలిపారు. ఇందులో పేపర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, కోడింగ్ కాంటెస్ట్, లీడర్షిప్ లీగ్, మార్కెటింగ్ మైండ్స్, వెంచర్ విస్టా ఈవెంట్స్ బీటెక్ మరియు ఎంబీఏ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని వారి వారి టెక్నికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలన్నారు. అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా అకాడమిక్ డెవలప్‌మెంట్‌తో పాటు విద్యార్థులు కెరీర్ కోసం ఒక ప్రణాళిక బద్ధమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈవెంట్లలో న్యాయ నిర్ణేతలు నిర్ణయించిన వారికి బహుమతులు, కన్సోలేషన్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే...



మాట్లాడుతున్న మురళి

**పులివెందుల , అక్టోబర్ 17, ప్రభాత వార్త :**

విద్యార్థుల్లో నెలకొన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని కన్వీనర్ మురళి అన్నారు. పులివెందుల జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వజ్ఞ 225 కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ప్రాజెక్ట్ ఎక్స్పో,కోడింగ్ ఛాలెంజెస్ టెక్ మేం తో పాటు జెనరేటివ్ ఏఐ, ఫుల్ స్టాక్ వర్క్షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో రాష్ట్రం లోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సర్వజ్ఞ 225 కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం నూతన ఒరవడితో కూడిన విజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాలు పొందేలా వారిని తీర్చిదిద్దామని కార్యక్రమ కన్వీనర్ డా.జీ.మురళి ,కోఆర్డినేటర్స్ మహీంద్ర రెడ్డి, డా.బి. ముని లావణ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



**పెండ్లిమర్రి, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం సీపీఆర్‌పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన చుట్టు పరిసర ప్రాంతాల్లో మన ఇంట్లో ఎకస్మాత్తుగా ఎవరైనా వ్యక్తి కింద పడిపోతే ఆ వ్యక్తిపై సీపీఆర్ పద్ధతి ద్వారా ఆగిపోయిన గుండెను మళ్లీ స్పందించేలా చేసే విధానాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అకస్మాత్తుగా గుండెపోటుతో జరుగుతున్న మరణాలను ఈ సీపీఆర్ ద్వారా కాపాడవచ్చని అందరూ తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హాకీ ఇండియా సెంటనారి ఉత్సవాలు

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

కడప జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో కడప హాకీ సంఘ సభ్యులు, కడప స్పోర్ట్స్ స్కూలు స్పెషల్ ఆఫీసర్, జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, హాకీ కోచ్‌లు, సీనియర్ హాకీ క్రీడాకారులు సమావేశమై భారతదేశంలో హాకీ ఇండియా అసోసియేషన్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలు నవంబరు 7వ తేదీ దేశమంతటా ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఏపీ రాష్ట్ర హాకీ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు కడప జిల్లాలో ఉత్సవాలు ఘనంగా జరపాలని తీర్మానించినట్లు హాకీ సంఘం ప్రెసిడెంట్ రవిచంద్ర, సెక్రటరీ ఎం.శేఖర్‌లు తెలిపారు.



## సిసిరోడ్డు వేయాలంటూ వరినాటుతూ వినూత్న నిరసన



**బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 17, ప్రభాతవార్త**

బ్రహ్మసాగర్ మునక ప్రాంత వాసులు నివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్న కొత్త బస్వాపురం గ్రామానికి సిసి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని వరి నాటుతూ విన్నూత్న నిరసననుసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త బస్వాపురం గ్రామానికి సంవత్సరాలు గడుస్తున్నా ప్రధాన రోడ్డుకు మధ్యలో దాదాపు పావు కిలోమీటర్ మేరా మట్టి రోడ్డు ఉందని ఇక్కడ సిసి రోడ్డు ఏర్పాటు కోసం గ్రామ ప్రజలు వందలసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న గ్రామ సమస్య పరిష్కారం కాలేదని వారు ఆందోళన వెల్లబుచ్చారు. ఈ రోడ్డు వెంబడి అనునిత్యం విద్యార్థులు, రైతులు, ప్రజలు ఏ చిన్న అవసరం వచ్చిన టౌన్ కు రావాలంటే ఈ రోడ్డే మార్గమని అటువంటి ప్రధానమైన రోడ్డు చిన్నపాటి వర్షానికి నీళ్ల నిలబడి బురద గుంటలు ఏర్పడి వాటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతిరోజు అనేకమంది బురదలో జారీ కింద పడి ఆసుపత్రి పాలవుతున్నారని వారు ఆవేదన వెల్లబుచ్చారు. సీసీ రోడ్డు పనులను సంబధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే సిసి రోడ్డు పనులను ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు సానా గోవింద్, హరి, రెబ్బా నరసింహులు, అజయ్ కుమార్, నాయకులు అరవింద్, ప్రదీప్ గురయ్య, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్

**దువ్వూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

సోలార్ విద్యుతీ కరణ ద్వారా రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండి లోతేటి శివశంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దువ్వూరు సమీపంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన స్థలాన్ని అక్కడ జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరు ప్రాంతంలో పీఎం సూర్య ఘర్ యోజన పథకం ద్వారా దువ్వూరు ప్రాంతంలో 5 మెగావాట్ల సామర్థంతో విద్యుత్ సమీకరణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన స్థల సేకరణ, మట్టి నమూనా పరీక్షలను సంబంధిత అంశాలను అధికారులతో పర్యవేక్షించారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం రైతులకు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ సరఫర చేయడమే లక్ష్యం అన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ద్వారా లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది పని చేయాలన్నారు. అలాగే సిబ్బందిచే మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేసే ఉద్యోగులు తగు భద్రతా చర్యలు తీసుకొని పనులు చేయాలన్నారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. తమ ఇంటి వద్ద తమ కుటుంబ సభ్యులు ఉన్నారని గుర్తుకు తెచ్చుకుంటూ పనిచేయాలన్నారు. పర్యావరణం అనుకూల రైతులు మరియు గ్రామీణ అభివృద్ధి ప్రతిబింబించే కార్యక్రమాలను తమ సంస్థ చేపడుతుందని అన్నారు. అక్కడే ఉన్న దువ్వూరు సబ్ స్టేషన్ సిబ్బందిచే మాట్లాడారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో సమస్యలు ఎలా ఉన్నాయి వాటికి పరిష్కార మార్గాలు ఏమిటని ప్రశ్నించారు. అక్కడ ఉన్న సిబ్బంది తమ సమస్యలను విన్నవించుకున్నారు. అలాగే రైతులకు సరఫరా చేసే విద్యుత్ ట్రాన్స్ ఫారంను ఆయన పరిశీలించారు. విద్యుత్ ఎక్కడ నుంచి వస్తుంది, ఎన్ని గంటలు సరఫరా చేస్తున్నారు రైతులకు సరిపోతుందా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణ, ఈఈ లక్ష్మీపతి, నాగరాజు, డిఈలు శివభాస్కర్, శ్రీకాంత్, ఏఈలు రాజకుమార్, రామభద్రయ్య, హరి అలాగే మండల టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి వేడుకలు

**రాజంపేట, అక్టోబర్17 ప్రభాతవార్త**



శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి వేడుకలు రాజంపేట పట్టణంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక పాత బస్టాండ్ లోని కృష్ణదేవరాయలు విగ్రహానికి కూటమినేతలు నిలువెత్తు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, మాజీసర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పట్టణ అధ్యక్షులు మావిళ్ళ రవి, పూల లక్ష్మీనరసయ్య, పివిఆర్ కుమార్, ఊటుకూరు జనసేన పార్టీ పంచాయతీ నాయకులు పెడకాల సుధాకర్, లక్ష్మీపతి, గాజుల కులాయప్ప,పత్తి నారాయణ, భాస్కర్ స్వామి, యువ నాయకులు సారా రాజేష్, గూడూరు శ్రీనివాసరాజు, కొండేటి రవికుమార్, వీరయ్య, మోలా,సురేంద్ర, శివ శంకర్ రాజు మరియు జనసేన పార్టీ శ్రేణులు, కూటమి శ్రేణులు, పలువురు ప్రజా నాయకులు, పట్టణ ప్రజలు, పలు సంస్థల వారు, యువకులు పాల్గొన్నారు.

## పండ్లు కాయకూరల విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ



**మైదుకూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

కడప జిల్లా మైదుకూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట నందు పండ్లు, కాయకూరల విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమం స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహించారు. డా.యం. బాల క్రిష్ణ, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి మాట్లాడుతూ విలువ ఆధారిత ఉత్పత్తులు, వాటి ప్రాముఖ్యత, మార్కెటింగ్ సదుపాయాలు, యాంత్రికరణ పద్ధతుల గురించి తెలియజేశారు. డా.బి.ఎస్. కాంతి శ్రీ, శాస్త్రవేత్త ఉద్యాన ఉత్పత్తు లైనటువంటి మామిడి, టమోట, ఉల్లి,మునగ, మిరప మొదలగు వాటి నుండి తయారు చేసే విలువ ఆధారిత ఉత్పత్తులు,వాటి తయారీ విధానం, విలువ పద్ధతులు, ప్యాకింగ్ విధానాల గురించి క్లుప్తంగా వివరించారు. శిక్షణ కార్యక్రమం తరువాత మామిడి,మిరప ఉత్పత్తు లైనటువంటి మామిడి, మిరప, ఒరగులు వాటి తయారీపై ప్రదర్శనలను నిర్వహించారు.తదుపరి డా. టి. విజయ నిర్మల,శాస్త్రవేత్త ప్రశువైద్య, వారు పాలు, వాటి విలుర ఆధారిత ఉత్పలైనటువంటి నెయ్యి, కోవా, గులాబ్ జామున్, కలకండ, జున్ను, మొదలగు అలాగే మాసం మరియు గుడ్ల ఆధారిత ఉత్పత్తుల గురించి తెలియచేవారు. అంతేకాకుండా అరటి విలువ ఆధారిత ఉత్పత్తల గురించి వివరించారు. రైతులు వారి సందేహాలను శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 52 మంది మహిళా రైతులు, ఇతర రైతులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన



**జమ్మలమడుగు, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ మహా జనేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు పెద్దముడియం మండలం ఎమ్మార్వో కార్యాలయం వద్ద శుక్రవారం దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం డిప్యూటీ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాదిగ మాట్లాడుతూ చీఫ్ జస్టిస్‌పై దాడి జరిగి 10 రోజులు గడిచినా ఇంత వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఇప్పటికైనా నిందితున్ని అరెస్టు చేసి శిక్షించకపోతే మందకృష్ణ ఆదిగ నాయకత్వంలో దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడు అయినందునే ఈ దాడి జరిగిందని ఈ దాడి భారతదేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి, న్యాయవ్యవస్థ, భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, సహదేవుడు, ఓబులేసు, నాగన్న, యంగముని, చిన్న, శివ, బాలయ్య, బాబు, వీరయ్య, మల్లయ్య, రామాంజనేయులు, నాగేంద్ర, బాలుగ్రం, నరసయ్య, దండు ఓబులేసు, సుబ్బరాయుడు, సి.నాగన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిరక్ష్యం వహించడం తగదు

**బద్వేల్ అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పెన్షనర్స్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు హాజరై ప్రజలు ఎదుర్కొంటున్న పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగింది. ఇందులో భాగంగా 2018 నుంచి డిఆర్ 11వ పిఆర్సి అరియర్స్, మంజూరు చేయడంలో ప్రభుత్వం పట్టించుకోవడం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు .ఈ సమస్యలపై ఇప్పటికే పలు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడం బాధాకరమన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి మాట్లాడుతూ పెన్షనర్స్ వయోభారంతో ఆరోగ్య సమస్యలపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ హెచ్ఎస్ కార్డులు ఉన్నప్పటికీ ఆసుపత్రులలో వాటికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ప్రభుత్వం స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య, గంగన్న, పోరుమామిళ్ల సంఘ అధ్యక్షులు నారాయణరెడ్డి, పిచ్చయ్య హాజరయ్యారు.

## ముగిసిన క్రీడా పోటీలు

**ముద్దనూరు,అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

జిల్లా స్థాయి ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లా పాఠశాలల ఫెడరేషన్ క్రీడా పోటీలు మండల పరిధిలోని ఉప్పులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం క్రీడలు ముగిసినట్లు మండల ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ఈ క్రీడా పోటీలలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రీడలలో గెలుపొందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు.



## విద్యార్థులలో శాస్త్రీయ పోకడలపై అవగాహన పెంచడానికే సైన్స్ సెమినార్లు



**రాయచోటి అక్టోబర్ 17 ప్రభాతవార్త**

విద్యార్థులలో శాస్త్రీయ పోకడలపై అవగాహన పెంపొందించడానికి సైన్స్ సెమినార్లు ఉపయోగపడతాయని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి లంకయ్యగారి నాగయ్య పేర్కొన్నారు. పట్టణంలోని డైట్ కళాశాలలో శుక్రవారం జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నాగయ్య మాట్లాడుతూ సెమినార్ల వలన శాస్త్రీయ భావనలను అర్థం చేసుకొని, వాటిని అన్వయించే సామర్థం విద్యార్థులలో పెంపొందుతుందన్నారు. సెమినార్ ఇతివృత్తమైన "క్వాంటం యుగం ప్రారంభం : బలాలు,బలహీనతలు" అను ఆధునిక అంశంపై విద్యార్థులు చక్కగా అవగాహన చేసుకుని సెమినార్లో వివరించారని అన్నారు. సెమినార్లు విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచనలను, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందిస్తాయన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి పాల్గొన్న విద్యార్థులను ప్రజెంటేషన్, వైవా, ఆప్టిట్యూడ్ టెస్ట్ ద్వారా పరీక్షించి రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సంబేపల్లి మోడల్ స్కూల్ కు చెందిన బొజ్జ శ్రీ విశ్వానంద రెడ్డి మొదటి స్థానంలోనూ, వాల్మీకిపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షాహిన్ తాజ్ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వీరు శనివారం విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి సెమినార్లో పాల్గొంటారన్నారు. ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు కరుణాకర్ రెడ్డయ్యలు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఆప్ కాస్ట్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, ఎన్జిసి కోఆర్డినేటర్ శివలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ రంజిత్, హేమంత్ కుమార్, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు హామీద్ హుస్సేన్

**తంబళ్లపల్లె అక్టోబర్ 17. ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె జూనియర్ కాలేజీ విద్యార్థి హామీద్ హుస్సేన్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం విశేషం. పలమనేరు హై స్కూల్ లో గురువారం జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 19 బాల బాలికల ఎంపికలో తంబళ్లపల్లె విద్యార్థి హామీద్ హుస్సేన్ తన ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ప్రశంసలు అందుకున్నాడు. హామీద్ హుస్సేన్ ఎంపికపై షూటింగ్ బాల్ అంతర్జాతీయ క్రీడాకారుడు యూసఫ్, వాలీబాల్ కోచ్ మరియు ప్రిన్సిపల్, అధ్యాపకులు, తంబళ్లపల్లె సీనియర్ క్రీడాకారులు, జూనియర్ కాలేజ్ అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

## దోమల నియంత్రణ ప్రజలందరి భాద్యత



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మలేరియా సబ్ యూనిట్ అధికారి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని గోపవరం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గోపవరం పరిధిలో, గోపవరం, శ్రీనివాసపురం గ్రామాలల్లో, ప్రాథమిక పాఠశాల యందు, విద్యార్థిని విద్యార్థులకు, దోమలద్వారా వ్యాపించు, జ్వారాలు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడువాపు, మొదలగు వాటిని గురించి, తెలియచేయడం జరిగింది. శుక్రవారం ఫ్రైడే డ్రైడే, కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం, లచే, ఇంటింటి ఫీవర్, చేయించి, ప్రజలకు దోమ కాటు ద్వారా, కలుగు జ్వరాలు, మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు, జ్వరం, గురించి ప్రజలకు, గ్రూప్ మీటింగ్ ద్వారా, అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందు జాగ్రత్త చర్యగా,దోమకాటుకు గురికాకుండా ప్రజలు అందరుకూడా దోమ తెరలు, వాడాలని, జాతీయ కీటక జనిత వ్యాధులపై, అవగాహన కలిగి వుండాలని, టి. నరసింహా రెడ్డి, ప్రజలకు వివరించారు, ఈ కార్యక్రమంలో, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, గౌస్ బాషా, హెల్త్ అసిస్టెంట్, ఖాసిం, ఆశా కార్యకర్తలు,స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంవోసి గ్రాండ్ ఫైనల్ సీజన్-6..



**కడప కార్పొరేషన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

బాల్యం అత్యంత అందమైన దశ.. ఈ సమయంలో భాషా నైపుణ్యం, సృజనాత్మకత, సంభాషణా ప్రతిభను అభివృద్ధి చేయడం భవిష్యత్ విజయానికి పునాది వేస్తుందని యోగివేమన యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె. దాము అన్నారు. శుక్రవారం కడప హరిత హోటల్‌లో నారాయణ విద్యాసంస్థల మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ (ఎం ఓ సి) గ్రాండ్ ఫైనల్ సీజన్-6 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్‌అండ్‌డీ హెడ్ భారతి, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కడప జూన్ 1 ఏజీఎంలు కిరణ్ కుమార్ రెడ్డి, హరీష్, శంకర్ రెడ్డి, శ్రీనివాస్, శివ వీరన్న లు ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉత్సాహ స్ఫూర్తిని చేకూర్చాయి. ప్రిన్సిపాల్స్ గీతా, కల్పనా యాంకరింగ్ చేశారు. న్యాయనిర్ణేతలుగా పార్థ సారధి, వశాల్య వ్యవహరించారు. భాషా, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థులలో కమ్యూనికేషన్స్ స్కిల్స్, ప్రెసెంటేషన్ స్కిల్స్, కాన్ఫిడెన్స్ లెవెల్స్, పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్ మెరుగు పరిచేందుకు నారాయణ గ్రూప్ ఆఫ్ ఇన్ ట్యూషన్స్ మాస్టర్ ఒరేటర్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నారాయణ కాలేజ్ ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెండు శిక్షణ కార్యక్రమం

**పెండ్లిమర్రి, అక్టోబరు 17, ప్రభాతవార్త:**



మండల పరిషత్ సభా భవనం పెండ్లిమర్రి నందు శుక్రవారం మండల లెవెల్ (టీఓటీ) శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ శిక్షణ రెండు రోజులు ఉంటుందన్నారు. అన్ని గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు, ఓఎస్ఆర్ ఆఫ్ పీఆర్ఐ అనగా (ఓన్ సోర్స్ రెవెన్యూ) పంచాయతీ సొంత ఆదాయ వనరుపై శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.